# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 94 | శనివారం | 07 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## మంత్రికి స్వాగతం పలికిన వేముల సత్యమూర్తి

రాష్ట్ర ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శ్రీ సత్యసాయి ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

–వరంగల్ వాయిస్, వరంగల్



# కారులో.. హుషారు

## కేటీఆర్ పర్యటనతో కార్యకర్తల్లో జోష్..

గెలిచేది మనమే.. వచ్చేది మనమే అంటూ ప్రచారం

ఐదోసారి విజయానికి వినయ్ ఆరాటం

రెండోసారి గెలువాలన్న పట్టుదలతో నన్నపునేని

నియోజకవర్గాల్లో ఊపందుకున్న ప్రచారం

డివిజన్ల వారీగా ప్రత్యేక సమావేశాలు

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నగర పర్యటన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన ప్రతి పిలుపునకు హనుమకొండ కేంద్ర బిందువు కావడంతోపాటు ఎన్నో సందర్భాల్లో పార్టీకి బలం టానిక్ అయిందంటూ మంత్రి చేసిన ప్రకటన కార్యకర్తల ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అడుగకముందే అన్నీ ఇచ్చే పార్టీని ఆదరించాలంటూ చేస్తున్న ప్రకటనలు ఆలోచింపజేస్తున్నాయి. అన్నా అని పిలిస్తే.. నేనున్నానంటూ మీ దగ్గరికే వచ్చి మీ సమస్యను పరిష్కరించే ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లను మరో సారి ఆశీర్వదించాలంటూ కేటీఆర్ చేసిన ప్రకటన వారికి కొండంత బలాన్ని ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీలో ఎక్కడ చూసినా గెలిచేది మనమే..వచ్చేది మనమే.. అనే ఒరవడి కనిపిస్తోంది. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



## బీఆర్ఎస్‌లో చేరిన ఈగ మల్లేశం

బీజేపీ రాష్ట్ర నాయకుడు, అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఈగ మల్లేశం బీఆర్ఎస్‌లో చేరారు. వరంగల్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మల్లేశం తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు, బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి పార్టీలో చేరుతున్నట్లు మల్లేశం తెలిపారు.

– వరంగల్ వాయిస్, వరంగల్



8లో

## అభివృద్ధే బీఆర్ఎస్ మంత్రం

మంత్రి సత్యవతి రాథోడ్

పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



8లో

## దశాబ్ద కాలంగా మిగిలింది దరిద్రమే

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

# కారులో.. హుషారు

**కేటీఆర్ పర్యటనతో కార్యకర్తల్లో జోష్..**

**గెలిచేది మనమే.. వచ్చేది మనమే అంటూ ప్రచారం**

**ఐదో సారి విజయానికి వినయ్ ఆరాటం**

**రెండోసారి గెలువాలన్న పట్టుదలతో నన్నపునేని**

**నియోజకవర్గాల్లో ఊపందుకున్న ప్రచారం**

**డివిజన్ల వారీగా ప్రత్యేక సమావేశాలు**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో బీఆర్ ఎస్ పార్టీ గెలుపుపై ప్రత్యేక దృష్టి సారించింది. అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. గెలిచేది మనమే..వచ్చేది మనమే.. నినాదంతో దూసుకుపోతోంది. విజయమే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ నిర్వహిస్తున్న నియోజకవర్గ పర్యటనతో బీఆర్ఎస్ పార్టీలో సరికొత్త జోష్ కనిపిస్తోంది. వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లో శుక్రవారం మంత్రి సుడిగాలి పర్యటన నిర్వహించి రూ.900 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నాయకులు, కార్యకర్తల్లో హుషారును నింపాయి. సిట్టింగులకే సీట్లు అంటూ కేసీఆర్ ప్రకటించినప్పటికీ చివరి నిమిషంలో కొన్ని నియోజకవర్గాల్లో మార్పులు జరుగుతాయంటూ వస్తున్న ప్రకటనలతో అయోమయానికి గురవుతున్న పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ పర్యటన దిక్సూచిగా మారింది. ప్రజలకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ లను మరో సారి ఆశీర్వదించాలంటూ మంత్రి చేసిన ప్రకటనతో ఊహాగానాలకు తెరపడింది.

## నోటిఫికేషన్‌కు ముందే నిధుల కేటాయింపులు..

నోటిఫికేషన్ విడుదల అయితే నిధుల కేటాయింపులు నిలిచిపోవడంతో పాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఎక్కడివి అక్కడే ఆగిపోతాయి. దీంతో ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా నోటిఫికేషన్‌కు ముందే నిధుల కేటాయింపు పెంచడం, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయాలని నిర్ణయించింది. అందులో బాగంగానే శుక్రవారం రూ.900 కోట్లతో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అందులో భాగంగా రూ.83 కోట్ల నిధులతో హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్ ను అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేయనున్నారు. 35 ప్లాట్ ఫారాలతో పునర్నిర్మించనున్న బస్టాండ్ పనులను వచ్చే ఏడు మేడారం జాతర తర్వాత మొదలుపెట్టి ఏడాదిన్నర కాలంలో పూర్తి చేయనున్నారు. అదేవిధంగా కాజీపేట దర్గా, ఎఫ్ సీఐ కాలనీ, ప్రగతి నగర్ తదితర కాలనీల నుంచి వెలువడే మురుగునీరు శుద్ధిపరిచేందుకు రూ.26.13 కోట్లతో నిర్మించిన 15 ఎంఎల్ డీల సామర్థ్యం కలిగిన మురుగు నీటి శుద్ధీకరణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. వరంగల్ పోతన మందిరంలోని చెత్త రవాణా కేంద్రాన్ని ఆధునీకరించారు. స్వచ్ఛ ఆటోల ద్వారా వచ్చిన చెత్తను నేరుగా భారీ వాహనాల ద్వారా రాంపూర్ డంపింగ్ యార్డ్ కు తరలించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర పురపాలక శాఖ టీయూఎఫ్ ఐడీసీ ద్వారా కేటాయించి రూ.250 కోట్లతో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపుకు గురైన నగరంలోని 200 కాలనీల్లో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్ల మరమ్మతులకు మంత్రి శంకుస్థాపన చేశారు. హంటర్ రోడ్డు బొందివాగు నాలా విస్తరణ, ఇరువైపులా రిటైనింగ్ వాల్, భద్రకాళి చెరువు వద్ద పెద్ద స్పిలింగ్ షట్టర్ల కోసం రూ.153 కోట్లతో చేపట్టనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిరుపేదల కోసం రూ.121.05 కోట్లతో నిర్మించిన 2,200 డబుల్ బెడ్ రూమ్ లను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.





## నూతనోత్సాహం..

బీఆర్ఎస్ పార్టీలో సరికొత్త జోష్ కనిపిస్తోంది. అభ్యర్థుల ప్రకటనతో గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తున్నది. సిట్టింగ్‌లను ఆశీర్వదించాలంటూ కోరడంతో కేడర్‌లో మరింత ఊపు వచ్చింది. ఇప్పటి వరకు ఉన్న కాస్తో కూస్తో ప్రతికూలతలు కూడా మాయమైపోయాయి. పార్టీ నేతలు, కార్యకర్తలంతా ఒక్కటిగా పనిచేసేందుకు ముందుకొస్తున్నారు. ప్రతి పక్షాలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పార్టీని చక్కబెడుతున్నారు. సీఎం కేసీఆర్ వ్యూహాల ముందు కాంగ్రెస్, బీజేపీలు చతికిల పడుతున్నాయి.

## అభివృద్ధి మంత్రం..

2014లో రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా ప్రజల్లోకి వెళ్లిన గులాబీ దళపతి కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించి పట్టం కట్టారు. ఆ తర్వాత చేసిన అభివృద్ధిని ప్రజల ముందు పెట్టి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఓట్లడిగారు. ప్రజలంతా కేసీఆర్ చేసిన పనులను మెచ్చి భారీ మెజార్టీతో గెలిపించారు. 2014 కన్నా మిన్నగా 2018లో అత్యధిక సీట్లలో బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు. తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ముచ్చటగా మూడోసారి విజయం సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతోంది. ఈసారి గతంలోకన్నా ఎక్కువ అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడించేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే తొమ్మిదేండ్ల కాలంలో కేసీఆర్ పరిపాలనలో సాధించిన ప్రగతిని ప్రజల ముందుకు తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ సమాయత్తం అవుతోంది. ప్రగతి నివేదనను జనం ముందు ఆవిష్కరించి, వచ్చే ఐదేండ్లలో చేయబోయే కార్యక్రమాలను వివరించి ఓట్లు అడిగే వ్యూహాలకు కేసీఆర్ పదును పెడుతున్నారు. కనీవిని ఎరుగని రీతిలో అంతటా సిట్టింగ్‌లకే అభ్యర్థిత్వం ఖరారు చేయడం ద్వారా కేసీఆర్ నేరుగా ప్రతిపక్ష పార్టీలకు భారీ సవాల్‌ను విసిరినట్లు అయ్యింది.

## విజయమే లక్ష్యంగా సిట్టింగుల అడుగులు..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే వరుసగా నాలుగు సార్లు విజయం సాధించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మరో సారి విజయం సాధించే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న వినయ్ భాస్కర్ కు గతంలోనే మంత్రి పదవి వస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రాజకీయ సమీకరణాలతో ప్రభుత్వ చీఫ్ విప్ పదవి లభించింది. ఈ సారి విజయం సాధిస్తే తప్పక మంత్రి పదవి వరిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. అదే విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రెండోసారి గెలువాలన్న పట్టుదలతో నన్నపునేని నరేందర్ పావులు కదుపుతున్నారు. అసంతృప్తులందరినీ ఒక్క తాటి మీదకు తీసుకురావడంలో విజయం సాధించారు. అన్ని వర్గాలను కలుస్తూ విజయావకాశాలను మెరుగు పర్చుకుంటున్నారు.









# 9న భూపాలపల్లిలో కేటీఆర్ పర్యటన

## ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి:** ఈనెల 9న భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన ఖరారైందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు ప్రారంభోత్సవాలు ఉంటాయని శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. 9న ఉదయం హైదరాబాదు నుంచి హెలికాప్టర్ ద్వారా భూపాలపల్లికి కేటీఆర్ చేరుకుంటారని తెలిపారు. భూపాలపల్లిలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని వివరించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన టు ఫేస్ డబల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు అందజేస్తారు. అలాగే నూతనంగా వచ్చిన 1100మంది లబ్ధిదారులకు దళిత బంధు అమలు చేస్తారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 3000గృహలక్ష్మి పథకం వర్తించగా, అదనంగా మరో 1500 గృహలక్ష్మి మంజూరయ్యాయని గండ్ర తెలిపారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు.

# మంత్రి కేటీఆర్ ఆశాలకు క్షమాపణ చెప్పాలి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం కోసం శుక్రవారం మంత్రి కేటీఆర్ ను కలిస్తే ఆయన ఆశాల పట్ల, యూనియన్ల పట్ల అనుచితంగా మాట్లాడారు. అలా మాట్లాడడాన్ని నిరసిస్తూ శనివారం ముల్కనూరులో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. మంత్రి కేటీఆర్ ఆశాలకు క్షమాపణ చెప్పాలని తన మాటల్ని ఉపసంహరించుకోవాలని ఆశాలకు ఫిక్స్ వేతనం చెల్లించాలని సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో పోలీసులు వచ్చి రాస్తారోకో చేస్తున్న ఆశాలను బలవంతంగా అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ 13రోజులుగా ఫిక్స్ వేతనం కావాలని సమ్మె చేస్తున్న ఆశలతో చర్చలు జరపకుండా మంత్రి స్థానంలో ఉన్న కేటీఆర్ పనికిమాలిన సంఘాలు, పనికిమాలినోళ్లు అంటూ మాట్లాడడం సరైంది కాదని వారన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు చేయడం కరెక్ట్ కాదని చెప్పడం మంత్రికి ఏమాత్రం తగదని, తన మాటలను తక్షణమే ఉపసంహరించుకొని ఆశా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి ఫిక్స్ వేతనం ఇవ్వాలని వారు కోరారు. లేకుంటే రాబోయే కాలంలో బీఆర్ఎస్ నాయకులను, మంత్రులను, ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు కె. కల్పన, కె.పద్మ, గొర్రె పుతీలి, ఎం జ్యోతి, ఎం భాగ్య, గంగ, జమున, కె.స్వరూపలతో పాటు ఆశాలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పరకాలలో మహిళలకు బతుకమ్మ కానుకలను(చీరలు) అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైమున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి పాల్గొని 2వ వార్డ్ స్థానిక కౌన్సిలర్ ఒంటెరు సారయ్య ఆధ్వర్యంలో శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయకులు బొచ్చు వెంకటేష్, కోగిల సదానందం, బొచ్చు రవి, ఆర్పీలు పూర్ణిమ, వార్డు ఆఫీసర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ తోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన పలువురు బీజేపీ యువనాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ అంటే నమ్మకమని, ఆ నమ్మకంతోనే ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి గెలవడం ఖాయమని, ప్రతిపక్ష పార్టీల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని అన్నారు.

### చల్లా వెంటే మేముంటాం : పరకాల హమాలీ సంఘం

**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేముంటామని, వచ్చే ఎన్నికల్లో వారి గెలుపులో భాగస్వాములవుతామని పరకాల హమాలీ సంఘం నాయకులు తెలిపారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో వారు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్ల కాలంలోనే కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. బీజేపీ మాటలన్నీ బోగస్ మాటలే తప్ప తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో హమాలీ సంఘం అధ్యక్షుడు బొచ్చు అధాం, కార్యదర్శి ఒంటేరు రాజమొగిలి, ఉపాధ్యక్షులు ఒంటేరు అశోక్, పెండేల రఘుపతి, బొచ్చు సామ్యేల్, కోయెడ మొగిలి, మేకల రాజు, దేగల ఉపేందర్, నల్లెల సుదాకర్, ఒంటెరు మహేందర్, బొచ్చు చరన్, తిక్క భధ్రయ్యలతో 50మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేవూరి విజయ్ పాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు గుండోబోయిన నాగయ్య, నల్లేల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సంగి సంపత్, బొచ్చు శాంతికుమార్, మడికొండ సుజిత్, బండారి బాబుకుమార్, పవన్ కుమార్, బొచ్చు టోనీ, మడికొండ సిద్ధు, కోగిల రంజిత్, పవన్ కళ్యాణ్, మేకల శివ, బొచ్చు చింటు, జిడ్డి రాజశేఖర్, వంశీ, పరికి అజయ్ కుమార్, దంచనాల పైడి, బొచ్చు క్రాంతి కుమార్, విజయ్ కుమార్, విడికొండ రాజు, బొమ్మకంటి రాజు, బొచ్చు బన్నీ, మడికొండ చింటు, సంగీ అన్వేష్, దంచనాల రాజేష్, ఈర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

# మహిళలకు పండుగ కానుక బతుకమ్మ చీరలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** దసరా పండుగ కానుకగా ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు బతుకమ్మ చీరలు అందిస్తున్నారని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద వర్గాల కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బతుకమ్మ, దసరా పండుగ వేళ నిరుపేద మహిళల కళ్లలో ఆనందం చూసేందుకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని కొనియాడారు. అనంతరం యువతకు క్రీడా వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొత్తూరు సరస్వతి, గద్దల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి జక్కే శ్రావణి, డీఎఫ్ సీఎస్ కొత్తూరు రమేష్, బీఆర్ఎస్ నాయకుడు దోనుక సైదులు, అంగన్వాడీ టీచర్లు కవిత, పద్మావతి, సిఏలు మమత, మాధవి, కారోబార్ యాకయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హెూం మినిస్టర్ పోలీసులకు క్షమాపణ చెప్పాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** తెలంగాణ హెూం మినిస్టర్ మహమ్మద్ అలీ బేషరతుగా పోలీసు అధికారులకు, ఆయనకు రక్షణగా ఉంటున్న గన్ మెన్ కు తక్షణమే క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం దేవీలాల్ తండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పోలీసులు అంటే బీఆర్ఎస్ నాయకులకు, మంత్రులకు, ఎమ్మెల్యేకు గౌరవం లేకుండా పోయిందని మండిపడ్డారు. పోలీసులను వాడుకొని వారితో వెట్టిచాకి చేయించుకుంటూ వారిపైన చేయి చేసుకుంటారా అన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామఅధ్యక్షుడు గొడుగు రమేష్, వీరన్న, యాకూబ్ నాయక్, పోకల శంకర్, భాస్కర్ నాయక్, లచ్చు నాయక్, పంతులు నాయక్, దామెర సదయ్య, గడ్డం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతి సునీతకు న్యాయం చేయాలి

## గుగులోతు బీమా నాయక్ డిమాండ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గిరిజన అమ్మాయి సునీత, రెండు సంవత్సరాల క్రితం పరిచయమైన కేసముద్రం పట్టణానికి చెందిన సందీప్ గౌడ్ మాయ మాటలు చెప్పి, నమ్మించి పెళ్లి చేసుకొని మోసం చేశాడు. మోసం చేసిన సందీప్ ను అరెస్టు చేసి, కేసు నమోదు చేయాలని తొర్రూర్ పట్టణ కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో బాధిత మహిళ ఫిర్యాదు చేసిన కూడా, అక్కడి పోలీసు వారు పట్టించుకోలేదని లంబాడా హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ మండిపడ్డారు. దిక్కు లేక అమ్మాయి అబ్బాయి ఇంటి ముందు శాంతియుత నిరసన తెలియజేస్తుంటే కేసముద్రం పోలీసులు అక్కడి బలవంతంగా వెళ్లగొట్టారని ఆరోపించారు. దిక్కు తోచని స్థితిలో ఉన్న సునీతకు లంబాడి హక్కుల పోరాట సమితి అండగా నిలబడి బాధిత మహిళకు న్యాయం చేయాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమా నాయక్ మాట్లాడుతూ సునీతను మోసం చేసిన సందీప్ ను తక్షణమే అరెస్టు చేసి, అమ్మాయికి న్యాయం చేయాలన్నారు. అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, సునీతని బెదిరించిన రాజకీయ నాయకులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . లేకుంటే కేసముద్రం వెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, (ఎల్ఎస్ ఓ) జిల్లా అధ్యక్షుడు గుగులోతు శివవర్మ నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ విద్యార్థి సురేష్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా కన్వీనర్ విష్ణు నాయక్, ఎల్ హెచ్ పీఎస్ వికలాంగుల జిల్లా అధ్యక్షుడు బానోతు రాందాస్ నాయక్, ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ మండల అధ్యక్షురాలు ఉపేంద్ర, వెంకటమ్మ, లక్ష్మి, బేబమ్మ, సోమోజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

శనివారం 07, అక్టోబర్ 2023
www.warangalvoice.net

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.26,000 వేలు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ హనుమకొండ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం డీఈఓ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న కార్మికులకు నాయిని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నా మధ్యాహ్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. చాలీ చాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 8 ప్రకారం ఎరియర్స్ తో సహా చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గ్యాస్ సబ్సిడీ కల్పించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్యహ్నభోజన కార్మికులకు న్యాయం చేయడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వారి న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూసీ నాయకులు చక్రపాణి, పాల్ ఆనంద్ కుమార్, మధ్యహ్నభోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలలో చిత్ర కళా పోటీలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల ప్రతిష్ఠాత్మక పండుగ బతుకమ్మ, దసరా పర్వదినాలను పురస్కరించుకొని సాగంటీస్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో చిత్ర కళా పోటీలు నిర్వహిస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల తెలిపారు. శనివారం గ్రంథాలయాల చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ హనుమకొండ లో గల సెంట్రల్ లైబ్రరీలో ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఈ పోటీలు ఈ నెల 15న ఉదయం 10-12 గంటల వరకు మూడు కేటగిరీల వారీగా ఉంటాయని, ఆయా విభాగాల్లో ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు రెండు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. చిన్నారులకు చిత్రకళ మీద ఉన్న ఆసక్తిని పెంపోందించుటకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న చిన్నారులకు ప్రతి ఆదివారం శిక్షణ కూడా ఇస్తున్నామని తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలకు 8143643337 లో సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో అకాడమీ ముఖ్య సలహాదారులు నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# గీత వృత్తికి జీవం పోద్దాం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వృక్షాలనే కాదు వృత్తిని కూడా కాపాడుకుందామని, గీత వృత్తికి జీవం పోసి గీతన్నకు బాసటగా నిలుద్దామని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం శ్రీనివాస్ పెద్ద కూతురు హన్సిక గౌడ్ జన్మదినం సందర్భంగా కాజీపేట మండలం సోమిడి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం ప్రాంగణంలో 10తాటి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకు గీత వృత్తి అంతరించిపోతుందని, వృత్తిని కాపాడడానికి ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని వేచి ఉండకుండా మనకు మనం సంస్కరణ దిశగా అడుగులు వేయాలని కోరారు. ప్రతి గౌడ బిడ్డ వారి వారి జన్మదినం, పెళ్లిరోజు, పెద్దల జ్ఞాపకార్థం పురస్కరించుకొని గీతన్నలకు ఉపయోగపడేలా తాటి, ఈత మొక్కలను నాటి గీత కార్మికులకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గౌడ ఉన్నత వర్గాలు గ్రామాలను దత్తత తీసుకొని వృత్తిని పెంచి, సంరక్షించాలని ఆయన కోరారు. అత్యంత ప్రమాదకరమైన వృత్తి కారణంగా యువత గీత వృత్తికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కాలానుగుణంగా భవిష్యత్తులో కల్లు, నీరా, తాటి ఉత్పత్తులకు మంచి ఆదరణ లభించనుందని, సేఫ్టీ మోకులు అందిస్తే యువత వృత్తి వైపు ఆకర్షింపబడతారని, అప్పటివరకు తాటి, ఈత వనాలు ఉండే విధంగా ముందు జాగ్రత్తగా మొక్కలు నాటాలని, అంతరించిపోతున్న గౌడ వృత్తిని మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు వృత్తిని అందించి, జీవనోపాధి కల్పించాలని ప్రాధేపడ్డారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, ఆయన సతీమణి వినోద, సోమిడి సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కానుక బతుకమ్మ చీరలు



**వరంగల్ వాయిస్, పరకాల :** మహిళలకు బతుకమ్మ చీరలను 1వ వార్డులో సీఎస్ఐ సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచుల చీరలు పంచడం మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ అధికారి ఎండి షమీం, ఆర్పి జయప్రద, మహిళలు వార్డు యువకులు శరత్ బాబు, మరుపట్ల మహేష్, బి.అంజి, బి.విల్సన్, ఒంటేరు వినయ్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం




**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణంలోని 62వ డివిజన్ సోమిడి కమిటీ హాల్ లో వైద్యాధికారి డాక్టర్ టి మధులత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ ను జక్కుల రవీందర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం టెస్టులు చేసుకున్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణంలోని మార్పుల వలన సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, ప్రజలు వ్యక్తిగత శుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మురుగు నీరు నిల్వఉండడం వలన దోమలు తయారై దోమల కాటు వలన డెంగీ, మలేరియా, టైఫాయిడ్, వంటి విషపు జరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా అనారోగ్యంగా అనిపిస్తే వెంటనే సోమిడి హాస్పిటల్ కు రావాలని, అక్కడ అన్ని రకాల వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మల్లేశం, జ్యోతి, ఉషా, ప్రియ, లావణ్య, వినోద, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు హరిత, బోంద్యల్, సుధాకర్, స్థానికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శంకర్ నాయక్‌కు నిరసన సెగ



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** స్థానిక మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కు నిరసస సెగ తగిలింది. నెల్లికుదురు మండలం, , చిన్ననాగారం గ్రామానికి వస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ శాసనసభ్యుడు శంకర్ నాయక్ తమ గ్రామంలోకి రావొద్దంటూ గ్రామస్తులు ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ డౌన్ డౌన్.. గో బ్యాక్ సీతామహాలక్ష్మీ అంటూ చిన్న నాగారం గ్రామంలో నినాదాలు చేశారు. గృహలక్ష్మి, దళిత బంధు స్కీములను అర్హులకు ఇవ్వకుంగా కమిషన్ల కక్కుర్తి పడి ఐదు ఎకరాలు, నాలుగు ఎకరాలు భూమి ఉన్న వారికే ఇచ్చారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు

# తెలంగాణ ఉద్యమకారులకేదీ గుర్తింపు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులకేదీ గుర్తింపు అని 'మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక" సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యమకారులు శంతన్ రామరాజు, కమ్మగాని కృష్ణమూర్తి, సోమారపు వీరస్వామి, ధారవత్ స్వామినాయక్, గుంజే హన్మంతు, గంగాదరి బాలరాజు, కరాటే ఖాజా, గంధసిరి వేణులు మాట్లాడారు. ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితనైన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ఉనికే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయనుకున్న ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈమధ్యనే దశాబ్ది ఉత్సవాలు అట్టహాసంగా జరుపుకున్న ప్రభుత్వం ఉద్యమకారుల ఊసెత్తక పోవడం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తోందని ఆగ్రహం వెళ్లగక్కారు. ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి పెన్షన్లతో పాటు రుణాలు అందజేసి ఉద్యమకారులను ఆదుకోవాలనే కనీస సోయి ఈ ప్రభుత్వానికి లేకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తెలంగాణ ఉద్యమకారులను, స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి గౌరవించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమకారులంతా పిడికిలి బిగించి మరో హక్కుల పోరాటానికి సమాయత్తం అవుతామని హెచ్చరించారు.

# ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అందరిని కూడా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే సెప్టెంబర్ నెలలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కార్యాలయంలోని ఎంజీఎం సూపరింటెండెంట్ వలుపదాసు చంద్రశేఖర్, హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావులను కలిసి ఎన్‌హెచ్ఎం రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరుతూ ఈనెల 9న (డీహెచ్) డైరెక్టరేట్ అఫ్ హెల్త్ కార్యాలయం కోటి హైదరాబాద్ ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ హెచ్ఎం స్కీమ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులు సంపత్ కుమార్, మురళి, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని రాజశ్రీ గార్డెన్ లో బీసీ బంధు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వరంగల్ తూర్పు శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీత, విజయ భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే నీచ రాజకీయాలు

## కాంగ్రెస్ ఫ్లెక్సీ చింపివేతపై ఠాణాలో కేసు



**వరంగల్ వాయిస్, కాటారం :** ఓటమి భయంతోనే భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంల ఫ్లెక్సీని కొంతమంది చింపివేసిన సంఘటనపై శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రమైన కాటారంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాటారం మండల పరిషత్ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ప్రజల అభిమానాన్ని చురగొనాలి తప్ప, నీచ రాజకీయాలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సూచించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీలు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఓటమి, ప్రజల ఆదరణ లేకపోవడంతో జీర్ణించుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లకల్లోలానికి పాల్పడుతున్నారని యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్ అన్నారు. రాస్తారోకో అనంతరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ చింపివేసిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని నాయకులు పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రావు, పిల్లమారి రమేష్, కొట్టే ప్రభాకర్, బాసాని రఘువీర్, చీర్ల తిరుపతిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మె 18వ రోజు సందర్భంగా శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడించిన వంట కార్మికులు అదనపు కలెక్టరుకు వంట కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. పెంచిన వేతనాలు పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సమ్మె కొనసగిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా రాగి, జవా, అల్పాహారం సంబంధించిన వంట పాత్రలు, గ్యాస్, సరుకులు అందించి తయారు చేసిన దానికి అదనపు వేతనం చెల్లిస్తేనే చేస్తామని, లేకుంటే చేయలేమని ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేశారు. ఈ ముట్టడి కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్, నాయకులు గడ్డం లలిత, ల్యాగ విజయ, ఇందిర, ఐలయ్య, రాధమ్మ, శారద, జె.లక్ష్మీ, రమ, స్వరూప, కవిత, అజ్మత్ బేగం, భాగ్యమ్మ, అధిక సంఖ్యలో పాల్గన్నారు.

## రాయపర్తిలో చీరలు పంపిణీ



**వరంగల్ వాయిస్, రాయపర్తి :** తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్, సర్పంచ్ నాలామాస సారయ్య, ఉప సర్పంచి కొమురమల్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమురమల్లు, గ్రామ పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు ప్రజల సంక్షేమం కోసమే

**వరంగల్ వాయిస్, రేగొండ :** కొత్తపల్లి గొరి మండలం దామరంచపల్లె గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీలను గ్రామ ప్రజలకు మహిళలకు వివరిస్తూ వాటి వలన సామాన్య ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వివరించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా "విజయ భేరి"సభలో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఆరు గ్యారెంటీ లను ప్రకటించారు అని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు మొట్టే కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య తెలంగాణే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య సిబ్బంది, ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ఫోరం, తొర్రూరు బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ వారి అధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా కలెక్టర్ శశాంక తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్నారు అని అన్నారు. అందులో భాగంగానే తొర్రూరు లో 100 పడకల దవాఖాన, పాలకుర్తిలో 50పడకల దవాఖానల నిర్మాణానికి పరిపాలన అనుమతులు, నిధులు మంజూరు అయ్యాయని, ఆ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ దవాఖాన నిర్మాణం జరిగితే సూపర్ స్పెషాలిటీ సేవలు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుతాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ కు రుణపడి ఉండాలన్నారు. వారిని మరోసారి ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మెగా హెల్త్ క్యాంప్ నిర్వాహకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, పరకాల :** ఈ నెల 9న మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా పరకాల పట్టణంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉదయం పర్యటించారు. మొదటగా వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశమయ్యారు. మంత్రి పర్యటనలో భాగంగా రూ.114 కోట్ల 65 లక్షలతో మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఆయా శాఖల అధికారులకు చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సమావేశ అనంతరం వ్యవసాయ మార్కెట్ లో హెలిప్యాడ్, డిగ్రీ కళాశాల భవనం నిర్మాణ స్థలాన్ని, తహసీల్దార్, ఆర్డీఓ నూతన భవనాలను, సమావేశం స్థలాన్ని, నూతన మున్సిపాలిటీ భవనాన్ని సందర్శించారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేసి మంత్రి కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, కలెక్టర్ లు తెలిపారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంత్రి పర్యటన వివరాలు తెలియచేస్తూ మధ్యాహ్నం 1 గంటకు కేటీఆర్ ఛాపర్ ద్వారా పరకాల వ్యవసాయ మార్కెట్ చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా నూతనంగా మున్సిపల్ కార్యాలయం చేరుకొని రూ.114 కోట్ల 65 లక్షలతో మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. అలాగే బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, దళితబంధు, డబుల్ బెడ్రూమ్, గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయనున్నారు. అనంతరం పశువుల సంతలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, బీసీ కార్పొరేషన్ ఈడీ రాంరెడ్డి, కమిషనర్ శేషాంజనేయులు, ఆర్డీఓ శ్రీనివాస్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్, ఆరోగ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతి గది ఏర్పాటు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఏవీవీ ఉన్నత పాఠశాలలో 1979-80వ సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఏవీవీ ఆలుమ్ని కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ. 1,50,000 విలువ చేసే అతి పెద్ద తెర (స్క్రీన్ ) కలిగిన డిజిటల్ ప్రొజెక్టర్ ను శనివారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు 43సంవత్సరాల తరువాత పాఠశాలను సందర్శించి ప్రస్తుత విద్యార్థులతో పాటు పాఠశాల ప్రార్థన చదువుతూ, పూర్వ మిత్రులను కలుసుకొని బాల్య స్మృతులను నెమరు వేసుకొని ఆనంద పరవశు లయ్యారు. తాము ఈ పాఠశాలలో చదివి ఇప్పుడు చదివే విద్యార్థులకు దాతృత్వాన్ని అందించే భాగ్యాన్ని కల్పించినందులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏవీవీ ఆలుమ్ని అధ్యక్షులు, ఏవీవీ సంఘ సభ్యుడు, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు. ప్రస్తుత విద్యా విధానానికి ఎంతో ఉపయుక్తమైన ఈ డిజిటల్ తరగతిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 1979-80వ సంవత్సరం విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల బృందం, పూర్వ ప్రధానోపాధ్యాయుడు వాసుదేవులు, ప్రిన్సిపల్ డా.ఏ.భుజేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు వైపు ప్రజల చూపు

### గుండాల మదన్ కుమార్



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ప్రజా ఆశీర్వాద యాత్ర ఆరో రోజు ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం, గొల్లపల్లి, గురజాల గ్రామాలలో ముదిరాజ్ సంఘాలు కుల సంఘాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు బీఎస్పీ శ్రేణులు కలిసి నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట ఇంచార్జ్ డాక్టర్ గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ రైతు బంధు భూస్వాముల పాలిట వరంగా, కౌలు రైతుల పాలిట అందని ద్రాక్షగా మారిందని అన్నారు. బీసీలకు చట్టసభలో సీట్లు కేటాయించుటలో అన్యాయం జరిగిందన్నారు. ఉపాధి ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నవనిర్మాణ తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన, బహుజన అభ్యున్నతితో "సామాజిక తెలంగాణ" స్థాపితమే లక్ష్యంగా డాక్టర్,ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో సామాజిక తెలంగాణ కేవలం బీఎస్పీ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాని రమేష్, తూర్పు నియోజకవర్గం పుష్పి తలయ, జిల్లా నాయకులు గజ్జి దయాకర్, నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు, జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్, నియోజకవర్గ నాయకులు ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, జవాజి లక్ష్మణ్ ముదిరాజ్, జవాజి ప్రణయ్ ముదిరాజ్, నరసింహారావు ముదిరాజ్, చందు, మంచాల హరీష్, కళ్యాణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రతినిత్యం కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 02వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ లో రూ.5కోట్ల 90లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రవి నాయక్, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ జయరాజ్‌కు సామాజిక సేవా రత్న అవార్డు



**వరంగల్ వాయిస్, మడికొండ :** అంజలి మీడియా ఫౌండేషన్, అందరి టీవీ 9వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహనీయులకు బతుకమ్మ జాతీయ అవార్డులలో భాగంగా మడికొండలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, రక్తదాన దాత గండ్రా బత్తిని జయరాజ్ కు ఆదివారం బతుకమ్మ జాతీయ పురస్కారాల ప్రదానం-2023లో భాగంగా సామాజిక సేవారత్న అవార్డును ప్రదానం చేయనున్నాయి. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకు రావడం సంతోషంగా ఉందన్నారు.

## వరంగల్ ఆర్ఎంను అభినందించిన ఆర్టీసీ ఎండీ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) యాజమాన్యం శనివారం ఆర్టీసీ కళాభవన్ హైదరాబాద్ నందు రాష్ట్ర స్థాయి రాఖీ, శ్రావణమాసం రెండు పండుగల ఛాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను వరంగల్ రీజియన్ మొదటి బహుమతి గెలుచుకుంది. ఒక్కో ఛాలెంజ్ లో నగదు బహుమతిగా రూ.లక్ష చొప్పున రెండు లక్షల రూపాయలు నగదు బహుమతితో పాటు రెండు ట్రోఫీలు గెలుచుకుంది. వరంగల్ రీజియన్ తరుపున వరంగల్ రీజనల్ మేనేజర్ జె.శ్రీలతతో పాటు డిప్యూటీ ఆర్ఎంలు కె.భానుకిరణ్, జి.మాధవరావు, 9డిపోల డిపో మేనేజర్లు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ స్థాయిలో వరంగల్ రీజియన్ కు సంబంధించిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికల్ సిబ్బందితో కలిపి మొత్తం 28మంది కూడా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పురస్కారాలు అందుకున్నట్లు వారు తెలిపారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ సత్యనారాయణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు మహిళ అయి ఉండాలి, పర్వతగిరి మండలానికి చెంది, వయస్సు 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి, 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. సంబంధిత పత్రాలతో 8 నుంచి 12 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రెండు పాస్ ఫొటోలు, ఏడో తరగతి ఉత్తీర్ణతా పత్రం, కులం, నివాస పత్రాలను సమర్పించవలసిందిగా తెలిపారు. మరిన్ని వివరాల కోసం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మాను (76809 46704) సంప్రదించవలసిందిగా సూచించారు.

## నీటి గుంతలో పడి ఇద్దరి మృతి



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి రమేష్ తన భార్య రాజేశ్వరి(24) కొడుకుతో శుక్రవారం( గర్భిణి కావడంతో) నెలవారీ చెకప్ లో భాగంగా హనుమకొండలోని ఆసుపత్రికి వచ్చి, తిరిగి ఇంటికి వెళ్తుండగా వెల్లంపల్లి శివారులో బైక్ అదుపుతప్పి నీటి గుంతలో పడిపోయింది. భార్యతో పాటు కొడుకు నీటిలో మునిగిపోయారు. రమేష్ వారిద్దరి కోసం గాలించగా కొడుకు మృతదేహం దొరికింది. భార్య మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. భార్య మృతదేహం శనివారం ఉదయం దొరికింది. తల్లికొడుకులు ఇద్దరు మృతి చెందడంతో నర్సక్క పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

# గెలుపోటములు సహజం

## కాంగ్రెస్ నేత జంగా రాఘవ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో శ్రీ మిర్యాలకర్ రవీందర్ జ్ఞాపకార్థంగా నేతాజీ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన వాలీబాల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వాకర్ అసోసియేషన్ మిత్రులు వారి మిత్రుడి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక మంచి కార్యక్రమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచిన వారు సంతోషంలో ఎదుటి వ్యక్తిని కించపరచకూడదని, ఓడిపోయిన వారు నిరాశ పడకూడదని, ఓటమి గెలుపుకు నాందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు భంగం కలిగేస్తే చర్యలు

### కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని కొయ్యూరు పోలీసు స్టేషన్లో తాడిచర్ల-కాపురం భూ నిర్వాసితులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. రెండు నెలలు ఎన్నికలు సమయం కాబట్టి ఎలాంటి సభలు, సమావేశాలు, ధర్నాలు చేయడానికి వీలులేదన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ రంజిత్ రావు, ఎస్సై వడ్లకొండ నరేష్, తాడిచర్ల-కాపురం భూ నిర్వాసితుల అధ్యక్షుడు దండు రమేష్, నిర్వాసిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వినూత్న నిరసన




**వరంగల్ వాయిస్, పరకాల :** గత 10 రోజులుగా మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేటికీ ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రభుత్వం తక్షణమే మా సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పోతిరెడ్డి సమ్మక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర కాలిప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోవడంతో సమ్మె చేస్తున్నామని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోతిరెడ్డి సమ్మక్క, ఫాతిమా పోతిరెడ్డి సమ్మక్క, కరుణ, రమా, మేకల రాధా అనిత, కరుణ, నీలమ్మ, కళ, సరోజన, శైలజ, శారద, వనక రాధా, మౌనిక, హేమలత, శ్యామల, భాగ్య, శ్రీలత, లక్ష్మి, నాగరాణి పాల్గొన్నారు.

# కుల వృత్తుదారులకు ప్రభుత్వం చేయూత

## ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ:** కుల వృత్తుదారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేయూత నందిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో నిర్వహించిన బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డోర్నకల్ నియోజకవర్గంలోని డోర్నకల్ అర్బన్ 13, డోర్నకల్ రూరల్ 26, కురవి 37, చిన్నగూడూరు 15, దంతాల పల్లి 26, నర్సింహుల పేట25, మరిపెడ 14, మరిపెడ రూరల్ 33 మొత్తం188 లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి ఎమ్మెల్యే రెడ్యానాయక్ పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీల్లోని కులవృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న లక్ష రూపాయల సహాయం దేశానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, జడ్పీటీసీ శారద రవీందర్, చైర్మన్ సింధూర రవి, కౌన్సిలర్లు, ఆయూబ్, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధోనీతో రణ్‌వీర్ భేటీ

టీమ్ ఇండియా మాజీ క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ని బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్  కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో ధోనీ బుగ్గపై రణ్‌వీర్ ముద్దు పెట్టారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రణ్‌వీర్ ఇన్‌స్టా వేదికగా పోస్టు చేశారు. ఈ ఫొటోలకు 'మేరే మహీ..' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.కాగా, టాలీవుడ్ స్టార్ హీరో రామ్‌చరణ్  కూడా మహీని కలిసిన విషయం తెలిసిందే. బుధవారం ముంబైలో ధోనీని కలిశారు. వీరిద్దరూ ఒక యాడ్ షూట్ కోసం కలుసుకున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ధోనీ కొత్త లుక్‌లో దర్శనమిస్తున్నాడు. చాలా స్టయిలిష్ లుక్‌తో అభిమానుల్ని అట్రాక్ట్ చేస్తున్నాడు. కొత్త తరహా హెయిర్ స్టయిల్‌తో డిఫరెంట్‌గా కనిపిస్తున్నాడు. కెరీర్ ఆరంభంలో టార్జన్ తరహా హెయిర్ స్టయిల్‌తో కిక్ ఇచ్చిన ధోనీ, మళ్లీ ఇప్పుడు దాదాపు అలాంటి హెయిర్ స్టయిల్‌తో ఆకట్టుకుంటున్నాడు. యాడ్ షూట్ కోసమే ధోనీ ఇలా కొత్త లుక్‌కు మారినట్లు తెలుస్తోంది.



# సర్జరీ వికటించి ..

సినిమా ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం ఉన్నన్ని రోజులే అవకాశాలు.. అవకాశాలు వస్తేనే డబ్బు, పేరు. దీనికోసం హీరోయిన్స్ ఎన్ని కష్టాలు పడతారో అందరికీ తెల్సిందే. జిమ్, యోగా అని న్యాచురల్ కష్టంతో పాటు.. సర్జరీలు కూడా చేయించుకొని ఎప్పటికప్పుడు అందాన్ని మెరుగుపర్చుకోవాలని చూస్తూ ఉంటారు. ఆయా ఆరాటమే.. చాలామంది హీరోయిన్స్ ప్రాణాలను బలితీస్తోంది. అందాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి సర్జరీలు చేయించుకుంటూ .. అవి వికటించి ఎంతోమంది నటీమణులు కన్నుమూశారు. తాజాగా మరో నటి సర్జరీ వికటించి మృతి చెందింది. అర్జెంటీనాకు చెందిన మాజీ అందాల సుందరి, నటి జాక్వెలిన్ కరీరీ ఇక్కడవారికి తెలియకపోవచ్చు కానీ, అర్జెంటీనా లో ఆమె ఎంతో ఫేమస్. ఎన్నో మంచి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక జాక్వెలిన్.. తన అందాన్ని మరింత మెరుగుపర్చుకుపోవాలని ఈ మధ్యనే ఒక సర్జరీ చేయించుకుంది. అయితే ఆ సర్జరీ జరిగే సమయంలో ఆమె శరీరంలో రక్తం గడ్డకట్టడంతో ప్రాణాలు విడిచింది. అక్టోబర్ 1 న ఈ ఘటన చోటుచేసుకోగా.. నేడు ఈ విషయాన్నీ కుటుంబ సభ్యులు అధికారికంగా ప్రకటించారు.

# డిమాండ్ మేరకే.. రెండో భాగం

దేవర రెండు భాగాలుగా రావడం కన్ఫర్మ్ అయిపోయింది. ఇన్నాళ్లు గాసిప్‌గానే ఉన్న ఈ న్యూస్‌పై క్లారిటీ ఇచ్చారు కొరటాల శివ. మరి దేవర 2 పార్ట్స్ తారక్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌పై ఎలాంటి ప్రభావం చూపించబోతున్నాయి..? ఇటు వార్ 2తో పాటు అటు ప్రశాంత్ నీల్ ల డేట్స్ విషయంలో ఇబ్బందులు రానున్నాయా..? దీన్ని ఎన్టీఆర్ ఎలా బ్యాలెన్స్ చేయబోతున్నారు..? దర్శకులందరి చూపు ఇప్పుడు సీక్వెల్స్‌పై పడుతుంది. రెండు భాగాలుగా లు చేయడం అనేది కామన్ అయిపోయింది. తాజాగా దేవర కూడా 2 పార్ట్స్ అంటూ కన్ఫర్మ్ చేసారు కొరటాల శివ. స్టోరీ డిమాండ్ మేరకే రెండో భాగం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ లెక్కన తారక్ ఖాతాలో మరో చేరినట్లే.. అంటే దేవర కోసం మరో ఏడాదైనా అందుబాటులో ఉండాల్సిందే. ఎన్టీఆర్ డేట్స్ ఇచ్చింది కేవలం దేవరకు మాత్రమే.. అది కూడా జనవరి లోపు పూర్తవుతుందని అంచనా వేసారు అభిమానులు. ఆ తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ లతో తారక్ బిజీ అవుతారని అనుకున్నారంతా. కానీ సడన్‌గా దేవర 2 రావడంతో.. డేట్స్ మరో ఆర్నెల్లైనా ఎక్స్‌ట్రా ఇవ్వాల్సిందే. ఈ ప్రభావం ఇటు వార్ 2తో పాటు ప్రశాంత్ పై పడక తప్పదు. ఈ మధ్యే హైదరాబాద్ వచ్చి ఎన్టీఆర్‌ను కలిసారు వార్ 2 దర్శకుడు అయన్ ముఖర్జీ. అన్నీ కుదిర్తే డిసెంబర్ నుంచి షూటింగ్ అనుకున్నారు. మరోవైపు 2024 మే తర్వాత తారక్ సెట్స్‌పైకి వస్తుందని చెప్పారు ప్రశాంత్ నీల్. ఇంత బిజీ షెడ్యూల్‌లో దేవర 2 పూర్తి చేసి.. వార్ 2, ప్రశాంత్ లకు ఎన్టీఆర్ డేట్స్ ఎప్పుడిస్తారనేది ఆసక్తికరంగా మారిందిప్పుడు.





# సోషల్ మీడియాను షేక్ చేస్తోంది..

నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీరసింహారెడ్డి తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ హనీ రోజ్. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లో బాలకృష్ణ మరదలిగా నటించి మెప్పించింది హనీ రోజ్. అందంతోనే కాదు అభినయంతో ఆకట్టుకుంది హనీ రోజ్. ఆ తర్వాత ఈ చిన్నది తెలుగులో పెద్దగా నటించలేదు. మొదటి తో ఆకట్టుకున్న హనీ రోజ్. ఆతర్వాత తెలుగులో నటించలేదు హనీ రోజ్. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది హనీ రోజ్. రోజు రకరకాల ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుకుంటుంది . తాజాగా హనీ రోజ్ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ప్రస్తుతం మలయాళంలో లు చేస్తోంది హనీ రోజ్. ఇదిలా ఉంటే త్వరలోనే ఓ తెలుగు లో హనీ నటించనుందని తెలుస్తోంది.



# అభివృద్ధే బీఆర్ఎస్ మంత్రం

**మంత్రి సత్యవతి రాథోడ్**

**పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**వరంగల్ వాయిస్, కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర గిరిజన, సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెద్ద తండా ఆర్ అండ్ బీ బి రోడ్డు నుంచి మన్య తండ (లక్ష్మీ నరసింహపురం) వరకు రూ.8 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దతండ క్రాస్ రోడ్ నుంచి చెక్ డ్యామ్ వరకు రూ.1.35కోట్ల లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు, డోర్నకల్ నియోజకవర్గంలో రూ.155.39 కోట్లతో 108 బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పెద్దతండలో రూ.6 కోట్లతో రహదారి వెడల్పు, సెంట్రల్ లైటింగ్, అదే విధంగా రూ. 35 లక్షలతో కమ్యూనిటీ హాల్, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులు, రూ.34 లక్షలతో రెండు అంగన్వాడి భవన నిర్మాణ పనులు, బంచరాయితండ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి పీతలగడ్డ (బాలాజీ పేట) వరకు రూ.9 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దతండలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. తన తల్లిదండ్రులు ఉండి ఉంటే.. పెద్ద తండాలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఎంతో సంతోషపడేవారంటూ మంత్రి సత్యవతి వేదికపైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ఏడాది కోటి మంది ఆడపడుచులకు రూ.500 కోట్లు ఖర్చు చేసి బతుకమ్మ చీరలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, పెద్దతండ సర్పంచ్ గుగులోత్ వనజాశ్రీరామ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ కిషన్ నాయక్, కొమ్మినేని రవీందర్, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీ రంగారెడ్డి, అర్చకుడు వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో కేటీఆర్ పోటీ చేయాలి

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి సవాల్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ వరంగల్ పట్టణాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి ఉంటే సిరిసిల్లను వదిలి వరంగల్ లో పోటీ చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి సవాల్ విసిరారు. వరదల్లో వరంగల్ మునిగిపోతున్నప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నావంటూ ప్రశ్నించారు. ఎలక్షన్ రాగానే వరంగల్ గుర్తుకొచ్చిందా అంటూ ప్రశ్నించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి, హనుమకొండలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ ఒక పర్యాటక కేంద్రం, పర్యాటకులు ఎవరైనా రావచ్చు, పోవచ్చు. కేటీఆర్ లాంటి రాజకీయ పర్యటకులు ఎల్లప్పుడూ రావచ్చు అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్ ని అడ్డుపెట్టుకొని వినయ్ భాస్కర్ గెలువాలని ఆరాటపడుతున్నారని ఆరోపించారు. ఎవరొచ్చినా వినయ్ ఓటమిని ఆపలేరన్నారు. ఈ సారి ఎన్నికల్లో వినయ్ కు ప్రధాన ప్రత్యర్థి ప్రజలే అన్నారు. ఆయనను ఓడించేది ప్రజలే అంటూ జోస్యం చెప్పారు. వినయ్ భాస్కర్ మీద వరంగల్ ప్రజలు విరక్తి చెందారన్నారు. కేటీఆర్ వరంగల్ ను అభివృద్ధి చేసినా అంటున్నాడు, అంతా చేసి ఉంటే, అంతా నమ్మకం ఉంటే సిరిసిల్లను వదిలి ఇక్కడ పోటీ చేయాలని సవాల్ విసిరారు. కేటీఆర్ నిన్న చేసింది సుడిగాలి పర్యటన కాదు అది సున్నా పర్యటన అన్నారు. ఎవరో ఔత్సాహికులు ఒక చిన్న ప్రైవేటు కంపెనీ పెట్టుకుంటే దాన్ని ప్రారంభోత్సవానికి అతిథిగా పిలిస్తే ఈయన గారే రాష్ట్ర ఖజానా నుంచి పైసలిచ్చి పెట్టినట్టు పోజ్ కొట్టి పోయిండు అన్నారు. నిన్న కేటీఆర్ కొబ్బరికాయ కొట్టిన ప్రతీ పని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ పథకం ద్వారా మంజూరు చేసిన నిధులతోనే చేపడుతున్నారన్నారు. ప్రెస్ మీట్ లో రాకేష్ రెడ్డితో పాటు వరదల్లో ప్రాణాలు కోల్పోయిన అలకుంట బాబు, వాళ్ల కుమారుడు ఎల్లయ్య, అతని భార్య, బీజేపీ సీనియర్ నాయకులు నిరంజన్, డివిజన్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, 2 వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, శ్రావణ్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, ఎంజీఎం :** ఎంజీఎం ఆసుపత్రిలో ఎంఆర్ ఐ స్కానింగ్ సెంటర్, టైప్-1, 2 మధుమేహ ప్రత్యేక క్లినిక్ ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ లతో కలసి శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.10.60 కోట్లతో ఎంజీఎంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ ఐ హీలియం స్కానింగ్ కేంద్రం దక్షిణ భారత దేశంలో మొదటిది, మన దేశంలోనే ఇది మూడో కేంద్ర మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామ తేజస్విని, పర్యవేక్షకులు చంద్ర శేఖర్, ఆర్ ఎంఓ హరీష్ రావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలంగా మిగిలింది దరిద్రమే

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించి దశాబ్ద కాలం గడుస్తున్నా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో దరిద్రమే తాండవం చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ఆరోపించారు. శనివారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ లో బీజేపీ నాయకులు చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాకారాసి కుంట కల్వర్టు వద్ద పూల దండలతో వినూత్న నిరసన తెలిపారు. బ్రిడ్జి పనులు మధ్యలో నిలిపివేయగా ఆ బ్రిడ్జిపై పూలు చల్లి, కొబ్బరికాయ కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ బీఆరెస్ అధికారంలోకి వచ్చి దశాబ్ద కాలం గడుస్తున్నా వరంగల్ తూర్పు ప్రజలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అక్రమాలు, అవినీతి, అధికారంపై ఉన్న సోయి తూర్పు ప్రజలపై లేదన్నారు. మైకు దొరకగానే నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని మాటలు చెప్పే ఎమ్మెల్యే నరేందర్ ఎక్కడ అభివృద్ధి చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రచారం చేయడం, అక్రమ కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురి చేయడం అభివృద్ధి కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాముల భిక్షపతి, వనం కార్తీక్, శ్రీరామోజు ప్రదీప్, దుస్సా శివకుమార్, వేముల రాజు, బైరి మురళి కృష్ణ, మాచర్ల దీన్ దయాల్, బైరి శ్యాంసుందర్, బైరి నాగరాజు, ఇనుముల అజయ్, మైదం వీరస్వామి, ఆడెపు వెంకటేష్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# నర్మెట్ట సీఐ, ఎస్సై సస్పెన్షన్




**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ జిల్లా నర్మెట్ట పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. భూ సమస్య విషయంలో బాధితులపై అక్రమంగా కేసులు నమోదు చేయడంతోపాటు బాధిత వ్యతిరేకులకు భూమిని స్వాధీనం పర్చేందుకు యత్నించిన నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎస్ఐ అనిల్ లను సస్పెండ్ చేశారు. గత ముప్పై సంవత్సరాలుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్ ఉన్నది అన్న సాకు చూపిస్తూ పోలీస్ ద్వారా భూ కబ్జాదారులకు అందించేందుకు సీఐ, ఎస్సై తమవంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు మాపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ బాధితులు వరంగల్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించడంతో పాటు, స్థానికు వాంగ్మూలం ఆధారంగా సీఐ, ఎస్సైలపై వేటు వేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆశా వర్కర్ల భిక్షాటన

**13వ రోజుకు చేరిన సమ్మె**




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో వరంగల్ బట్టల బజార్, బీట్ బజార్, వరంగల్ చౌరస్తా ప్రాంతాల్లో ఆశ వర్కర్లు భిక్షాటన చేస్తూ తన నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ లీడర్స్ రాణి, వనమాల, వజ్ర, రాజేశ్వరి, రాధిక, శ్రీదేవి, పద్మ, సునీత, సీఐటీయూ నాయకులు ప్రభాకర్, ఉపేందర్, సాజియా, సరిత, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com